క్లుప్తంగా

టీటీడీ బీసీ ఎంప్లాయిస్ సంక్షేమ సంఘం క్యాలెండర్ ఆవిష్కరణ

తిరుపతి(అలిపిరి) : స్థానిక టీటీడీ పరిపాలన భవనంలో సోమవారం టీటీడీ బీసీ ఎంప్లాయిస్ సంక్షేమ సంఘం నూతన క్యాలెండర్‌ను ఈవో ఏవీ ధర్మారెడ్డి, బోర్డు సభ్యులు యానాదయ్య, శేషబాబు ఆవిష్కరించారు. అనంతరం జేఈవో సదాభార్గవి, ఎఫ్ఏ అండ్ సీఏవో బాలాజీ, అడిషనల్ ఎఫ్ఏ అండ్ సీఏవో కస్తూరి బాయి, డీఈవో బోర్డు సెల్ శివకుమార్‌రెడ్డి, వీజీవో బాలిరెడ్డి తదితరులకు నూతన సంవత్సర శుభాకాంక్షలు తెలియజేశారు. సంఘం అధ్యక్షుడు పావులూరు రవీంద్రబాబు, ప్రధాన కార్యదర్శి గంగా రాజ్ కుమార్ యాదవ్, కోశాధికారి కామరాజు, సాయి కుమార్, మునిబాల కుమార్, రామచంద్ర, శైలేంద్ర కుమార్ పాల్గొన్నారు.

టాస్క్‌ఫోర్స్ డీఐజీని కలిసిన ఎస్పీ



తిరుపతి మంగళం : టాస్క్‌ఫోర్స్ ఎస్పీగా బాధ్యతలు చేపట్టిన పి.శ్రీనివాస్ సోమవారం టాస్క్‌ఫోర్స్ ఇన్‌చార్జ్ కర్నూలు రేంజ్ డీఐజీ ఎస్.సెంథిల్‌కుమార్‌ను మర్యాదపూర్వకంగా కలిశారు. పుష్పగుచ్ఛం అందజేసి నూతన సంవత్సర శుభాకాంక్షలు తెలిపారు. టాస్క్‌ఫోర్స్ ఆపరేషన్లపై స్టడీ చేశానని, ఎర్రచందనం పరిరక్షణకు పటిష్ట చర్యలు తీసుకుంటానని ఎస్పీ శ్రీనివాస్ వివరించారు.

పోటీల్లో విద్యార్థినుల ప్రతిభ

పాకాల : వ్యాసరచన పోటీల్లో ప్రభుత్వ బాలికల జూనియర్ కళాశాల విద్యార్థినులు ప్రతిభ కనబరిచినట్లు ప్రిన్సిపాల్ కె.బేబీశ్వర్‌రెడ్డి తెలిపారు. ఇంటర్ మీడియట్ ఎడ్యుకేషన్, కామన్‌మెన్ ప్రొటెక్షన్ ఫౌండేషన్ సంయుక్తంగా సోమవారం బీఆర్ అంబేద్కర్‌పై వ్యాసరచన పోటీలు నిర్వహించినట్లు తెలిపారు. బైపీసీ ప్రథమ సంవత్సరం విద్యార్థినులు టి.మనీష చంద్రగిరి నియోజవర్గ స్థాయిలో ప్రథమ బహుమతి, పి.మధులత జిల్లా స్థాయిలో ద్వితీయ బహుమతిని సాధించినట్లు పేర్కొన్నారు.

శతాధిక వృద్ధుడి మృతి



కత్తి నాగయ్య (ఫైల్)

చంద్రగిరి: రాయలపురం గ్రామానికి చెందిన శతాధిక వృద్ధుడు కత్తి నాగయ్య (107) సోమవారం మృతి చెందారు. ఆయన ఆదివారం వరకు చలాకీగా తిరుగుతూ పొలం పనులు కూడా చేశాడని గ్రామస్తులు తెలిపారు. కుటుంబ సభ్యులపైన ఆధార పడకుండా తన పనులు తాను చేసుకునేవాడని చెప్పారు. చిన్నతనం నుంచి ఆయన తీసుకున్న ఆహారం, అలవాట్ల వల్లే ఆయన వందేళ్లకు పైగా జీవించినట్లు వివరించారు.

ఆలయాల్లో ప్రత్యేక పూజలు



అలంకరణలో కొల్లాపురమ్మ



జలకంఠేశ్వరస్వామి



కొల్లాపురమ్మ దర్శనానికి వచ్చిన భక్తులు



దేవరకొండ వెంకటేశ్వర స్వామి

తిరుపతి కల్చరల్: నూతన సంవత్సరం సందర్భంగా తిరుపతిలోని ఆలయాలు భక్తులతో సందడిగా మారాయి. గోవింద రాజస్వామి, కోదండరామాలయం, కపిలేశ్వరస్వామి, అలిపిరి పాదాల మండపంలోని శ్రీవారి ఆలయం, కొత్త వీధిలోని కల్యాణ వెంకటేశ్వర స్వామి, కన్యకాపరమేశ్వరి, శ్రీలక్ష్మీనరసింహస్వామి తదితర ఆలయాలకు భక్తులు పెద్ద సంఖ్యలో తరలివచ్చారు.

చిన్నగొట్టిగల్లు మండలంలో..

భాకరాపేట: నూతన సంవత్సరం సందర్భంగా చిన్నగొట్టిగల్లు మండలంలోని ఆలయాలు భక్తులతో కిటకిటలాడాయి. దేవరకొండ వెంకటేశ్వర స్వామి, నెమిలిగుండ్ల వెంకటేశ్వరస్వామి, శివాలయం, చిన్నగొట్టిగల్లులోని తిరుపతి గంగమ్మ, భక్తాంజనేయ స్వామి, మాణిక్యాంబ సమేత భీమేశ్వరస్వామి, వాసవీ కన్యకా పరమేశ్వరి, రంగన్నగారిగడ్డలోని కొల్లాపురమ్మ, భాకరాపేట ముత్యాలమ్మ, బండకొండపై వెలసిన సిద్ధేశ్వరస్వామి, బోయకొండ గంగమ్మ ఆలయాల్లో ప్రత్యేక పూజలు చేశారు. భక్తులు పెద్ద సంఖ్యలో తరలివచ్చి పూజల్లో పాల్గొన్నారు. రంగన్నగారిగడ్డ కొల్లాపురమ్మ ఆలయం వద్ద అన్నదానం చేశారు.

రామచంద్రాపురం మండలంలో..

రామచంద్రాపురం: రాయలచెరువు సమీపంలోని శ్రీశక్తి పీఠం, పారకాల్వ నవశక్తి పీఠం, రాయలచెరువు కట్టకింద ఉన్న భవానీ జలకంఠేశ్వరస్వామి, రాయలచెరువుపేటలోని రాధారుక్మిణి సమేత వేణుగోపాలస్వామి, సూరావారిపల్లిలోని ముత్యాలమ్మ, నెత్తకుప్పంలోని మూలస్థాన ఎల్లమ్మ, కుప్పంబాదూరులోని బాదూరమ్మ ఆలయాలు సోమవారం భక్తజన సంద్రంగా మారాయి.

శుభాకాంక్షలు తెలిపి.. ఆనందం పంచుకుని..



భూమనకు శుభాకాంక్షలు తెలుపుతున్న డిప్యూటీ సీఎం నారాయణ స్వామి, చంద్రగిరి ఎమ్మెల్యే చెవిరెడ్డి భాస్కర్‌రెడ్డి, ఎంపీ మద్దిల గురుమూర్తి, ఎమ్మెల్సీ సిపాయి సుబ్రమణ్యం, టీటీడీ ఈఓ ధర్మారెడ్డి

తిరుపతి మంగళం : నూతన సంవత్సరం సందర్భంగా టీటీడీ చైర్మన్, ఎమ్మెల్యే భూమన కరుణాకరరెడ్డికి పలువురు ప్రముఖులు శుభాకాంక్షలు తెలిపారు. వారు ఆయనను స్వగృహంలో కలిసి నూతన సంవత్సర ప్రారంభ సంతోషాన్ని పంచుకున్నారు. చంద్రగిరి ఎమ్మెల్యే చెవిరెడ్డి భాస్కర్ రెడ్డి, తిరుపతి ఎంపీ మద్దిల గురుమూర్తి, ఎమ్మెల్సీ సిపాయి సుబ్రమణ్యం, టీటీడీ ఈవో ఏవీ. ధర్మారెడ్డి, మేయర్ శిరీష, కార్పొరేషన్ కమిషనర్ హరిత, డిప్యూటీ మేయర్ ముద్రనారాయణ, టౌన్ బ్యాంక్ చైర్మన్ కేతం జయచంద్రారెడ్డి పుష్పగుచ్ఛాలు అందజేసి శుభాకాంక్షలు తెలిపారు. అలాగే కార్పొరేటర్లు, కో–ఆప్షన్ సభ్యులు, వివిధ సంస్థలు, అనుబంధ ఆలయాల చైర్మన్లు, డైరెక్టర్లు, పార్టీ కార్యకర్తలు, అభిమానులతో ఎమ్మెల్యే నివాసం కిక్కిరిసింది. వెంకటేశ్వరస్వామి ఆశీస్సులతో పార్టీ శ్రేణులు, ప్రజలు సుఖసంతోషాలతో జీవించాలని ఎమ్మెల్యే కరుణాకరరెడ్డి ఆకాంక్షించారు.

వెల్లువెత్తిన అభిమానం



అభిమానికి కేక్ తినిపిస్తున్న చెవిరెడ్డి భాస్కర్‌రెడ్డి

తిరుపతి రూరల్ : ప్రభుత్వ విప్, చంద్రగిరి ఎమ్మెల్యే చెవిరెడ్డి భాస్కర్ రెడ్డి, తుడా చైర్మన్ చెవిరెడ్డి మోహిత్ రెడ్డికి సోమవారం పలువురు ప్రముఖులు నూతన సంవత్సర శుభాకాంక్షలు తెలియజేశారు. పుష్పగుచ్ఛాలు, శాలువాలతో ఘనంగా సత్కరించారు. సార్వత్రిక ఎన్నికల్లో తుడా చైర్మన్ చెవిరెడ్డి మోహిత్ రెడ్డిని విజయం వరించాలని ఆశీర్వదించారు. డీపీవో రాజశేఖర్ రెడ్డి, డీఈవో శేఖర్, తుడా వీసీ హరికృష్ణ, సెక్రటరీ వెంకటనారాయణ, చంద్రగిరి డీఎస్పీ యశ్వంత్, జెడ్పీటీసీలు, ఎంపీపీలు, ఎంపీటీసీలు, సర్పంచ్‌లు తదితరులు పాల్గొన్నారు.

బస్టాండ్‌లో వృద్ధుడి మృతి

పాకాల: స్థానిక రైల్వే స్టేషన్ సమీపంలో సోమవారం వృద్ధుడు మృతి చెందాడు. మృతుడు చిత్తూరులోని బజారు వీధికి చెందిన రామకృష్ణయ్య(75)గా గుర్తించినట్లు ఎస్ఐ రామకృష్ణ తెలిపారు. కుటుంబ సభ్యులకు సమాచారం అందించి మృతదేహాన్ని అప్పగించనున్నట్లు పేర్కొన్నారు.

టౌన్ బ్యాంక్ క్యాలెండర్ ఆవిష్కరణ



తిరుపతి కల్చరల్: తిరుపతి కో ఆపరేటివ్ బ్యాంక్ 2024 సంవత్సర క్యాలెండర్‌ను సోమవారం బ్యాంక్ చైర్మన్ కేతం జయచంద్రారెడ్డి ఆవిష్కరించారు. బ్యాంక్ వైస్ చైర్మన్ వె.వాసుదేవయాదవ్, డైరెక్టర్లు ఎం.నాదమునిరెడ్డి, పి.నాగిరెడ్డి జి.వెంకటేష్ రాయల్, ఆర్.బ్రహ్మానందరెడ్డి, కె.అమర్‌నాథ్‌రెడ్డి, ఖాసీం మహ్మద్, ఎం.చంద్రయ్య, చింతా రమేష్, బ్యాంక్ మేనేజింగ్ డైరెక్టర్ ఎ.శివకుమార్‌రెడ్డి, ఆర్.ప్రకాష్, జీఎం వి.వెంకటేష్, సీఎం టి.రవి, వినోద్, మేనేజర్ చంద్రబాబు పాల్గొన్నారు.

రామీ గెస్ట్‌లైన్‌లో నూతన సంబరాలు



సంబరాలు జరుపుకుంటున్న రామీ గెస్ట్‌లైన్ హోటల్ నిర్వాహకులు

తిరుపతి కల్చరల్: గత ఏడాదికి వీడ్కోలు పలికి 2024 ఏడాదికి స్వాగతం పలుకుతూ రామీ గెస్ట్‌లైన్ హోటల్‌లో సోమవారం కొత్త ఏడాది సంబరాలను ఘనంగా జరుపుకున్నారు. ఈ సందర్భంగా ఆర్కెస్ట్రా, మ్యాజిక్ షో, డ్యాన్స్‌షో, అపరిమిత బఫెట్, స్నాక్స్, శీతల పానీయాలు తదితర ఏర్పాట్లతో చేపట్టిన ఈ గ్రాండ్ ఈవెంట్‌కు నగర ప్రజల నుంచి విశేష స్పందన లభించింది. రామి గెస్ట్‌లైన్ హోటల్ జీఎం వంశీకిరణ్, అడ్మిన్ మేనేజర్ భానుప్రకాష్‌కు పలువురు నూతన సంవత్సర, సంక్రాంతి శుభాకాంక్షలు తెలిపారు.

మంత్రికి శుభాకాంక్షలు

తిరుపతి అర్బన్/తిరుపతి సిటీ : విద్యుత్‌శాఖ మంత్రి పెద్దిరెడ్డి రామచంద్రారెడ్డిని సోమవారం ఆర్టీసీ అధికారులు కలిసి నూతన సంవత్సర శుభాకాంక్షలు తెలిపారు. ఆర్టీసీ ఇన్‌చార్జి ఈడీ చెంగల్‌రెడ్డి, తిరుపతి డెప్యూటీ సీటీఎం భాస్కర్ పాల్గొన్నారు. అలాగే ఎస్వీయూ పాలక మండలి సభ్యుడు టి.సురేంద్రనాథ్‌రెడ్డి, డైరెక్టర్ టి.ప్రణీత్ మంత్రికి నూతన సంవత్సర శుభాకాంక్షలు తెలిపారు.

ప్రమాదాలకు దూరంగా ఉండాలి



వైఎస్సార్ ఎంప్లాయిస్ అసోసియేషన్ క్యాలెండర్‌ను ఆవిష్కరిస్తున్న చెవిరెడ్డి మోహిత్‌రెడ్డి



మూలస్థానమ్మ ఉత్సవాల పోస్టర్‌ను ఆవిష్కరిస్తున్న చెవిరెడ్డి మోహిత్‌రెడ్డి

తిరుపతి అర్బన్: కొత్త సంవత్సరంలో ప్రమాదాలకు దూరంగా ఉండాలని తుడా చైర్మన్, మంగళం ఆర్టీసీ డిపో గౌరవాధ్యక్షుడు చెవిరెడ్డి మోహిత్‌రెడ్డి పిలుపునిచ్చారు. మంగళం డిపోకు చెందిన వైఎస్సార్ ఎంప్లాయిస్ అసోసియేషన్ ఆధ్వర్యంలో రూపొందించిన క్యాలెండర్‌ను సోమవారం మోహిత్‌రెడ్డి ఆవిష్కరించారు. అలాగే ఆర్టీసీ ఉద్యోగులకు వాచ్‌లను పంపిణీ చేశారు. ఆయన మాట్లాడుతూ డ్రైవింగ్ సమయంలో తప్పకుండా ట్రాఫిక్ నిబంధనలు పాటించాలని సూచించారు. గతంలో చోటుచేసుకున్న ప్రమాదాలను గుర్తుంచుకుని జాగ్రత్తలు తీసుకోవాలని చెప్పారు. కార్యక్రమంలో వైఎస్సార్ ఎంప్లాయిస్ అసోషియేషన్ మంగళం డిపో కార్యదర్శి ఎం.ప్రకాష్, చైర్మన్ పీజీ రఘునాథ్‌రెడ్డి, ప్రెసిడెంట్ షరీఫ్ తదితరులు పాల్గొన్నారు.

సంక్రాంతి ఉత్సవాల పోస్టర్..

తిరుపతి రూరల్: చంద్రగిరి గ్రామ దేవత మూలస్థాన ఎల్లమ్మ సంక్రాంతి ఉత్సవాల పోస్టర్లను సోమవారం తుడా చైర్మన్ చెవిరెడ్డి మోహిత్ రెడ్డి ఆవిష్కరించారు. ఉత్సవాలు ఈ నెల 14 నుంచి 18వ తేదీ వరకు నిర్వహించనున్నారు. ప్రధాన మైన కొండ చుట్టు ఉత్సవం 17వ తేదీ జరుగుతుంది. ఆలయ పాలక మండలి చైర్మన్ యారాశి చంద్రశేఖర్ రెడ్డి, ఈవో తిమ్మారెడ్డి పాల్గొన్నారు.

ముగ్గురికి గాయాలు

చంద్రగిరి: మండలంలోని తొండవాడ బ్రిడ్జి వద్ద సోమవారం రెండు బైక్‌లు ఢీకొని ముగ్గురు గాయపడ్డారు. ఐతేపల్లికి చెందిన బాలాజీబాబు, మల్లయ్యపల్లికి చెందిన సోమశేఖర్, ఢిల్లీ కుమార్ ద్విచక్ర వాహనంలో శానంబట్లలో జరుగుతున్న పరుష పండేలకు బయలుదేరారు. వీరిని మరో ద్విచక్ర వాహనం ఢీకొంది. బాలాజీ బాబు కుడికాలు విరిగింది. మరో ఇద్దరికి స్వల్ప గాయాలయ్యాయి. వారిని తిరుపతి రుయాకు తరలించారు.

ఆకట్టుకున్న ప్రవచనం

తిరుపతి కల్చరల్: నూతన సంవత్సరం సందర్భంగా టీటీడీ హిందూ ధర్మప్రచార పరిషత్ ఆధ్వర్యంలో సోమవారం అన్నమాచార్య కళామందిరంలో నిర్వహించిన గరికపాటి రమేష్‌బాబు ఆధ్యాత్మిక ప్రవచనం భక్తులకు ఆకట్టుకుంది. ఈ సందర్భంగా ఆయన వెంకటేశ్వరస్వామి వైభవాన్ని వివరించారు. ఆయనను రాయలసీమ రంగస్థలి చైర్మన్ గుండాల గోపీనాథ్‌రెడ్డి బృందం శాలువతో ఘనంగా సత్కరించారు.

మంత్రి మేరుగ నాగార్జునను కలిసిన దళిత నేతలు



మంత్రికి శుభాకాంక్షలు తెలుపుతున్న ప్రవీణ్, దళిత సంఘం నేతలు

తిరుపతి కల్చరల్: తిరుపతికి విచ్చేసిన మంత్రి మేరుగ నాగార్జునను సోమవారం ఏపీ బిషప్ కౌన్సిల్ చైర్మన్ ఎలమంచిలి ప్రవీణ్ ఆధ్వర్యంలో దళిత సంఘాల నేతలు కలిశారు. పుష్పగుచ్ఛాలు అందజేసి నూతన సంవత్సర శుభాకాంక్షలు తెలిపారు. మంత్రి మాట్లాడుతూ విజయవాడలో ప్రతిష్టాత్మకంగా చేపట్టిన 120 అడుగుల అంబేడ్కర్ విగ్రహాన్ని ఈ నెల 19న ముఖ్యమంత్రి వైఎస్.జగన్‌మోహన్‌రెడ్డిచే ఆవిష్కరించనున్నట్లు తెలిపారు. ఏపీ బిషప్ చైర్మన్ ప్రవీణ్ మాట్లాడుతూ అంబేడ్కర్ జీవిత చరిత్ర సినిమాను అన్ని గురుకుల పాఠశాలలు, హాస్టల్స్‌లో ప్రదర్శించడానికి ప్రభుత్వం నుంచి అనుమతి ఇప్పించాలని విజ్ఞప్తి చేశారు. ఏపీ ఎస్సీ వెల్ఫేర్ అసోసియేషన్ అధ్యక్షుడు పి.చెంగల్‌రాయులు, ఏ.గోవింద్, ఎం.ధనుంజయులు, చంద్రశేఖర్, బిట్టు, రామకృష్ణ, ఎస్.కృష్ణయ్య సహదేవయ్య పాల్గొన్నారు.